www.jananinadam.com
RNI NO:TGTEL/25/A0870
Follow:

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

**జిల్లా వారిగా విలేకర్లు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ , అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న **జననినాదం** తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,
**సంప్రదించాల్సి నెంబర్**
9550100197,9490111460

ఆదివారం 28-06- 2026
సంపుటి: 2 సంచిక: 64
ఆసిఫాబాద్ Asifabad
హైదరాబాద్ Hyderabad
ఎడిటర్ : జాధవ్ రోహిదాష్
Editor: JADAV ROHIDAS
పేజీలు : 04
వెల: రూ.2.00
Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com



## కాళేశ్వరం నీటితో ఎల్ఎండీని నింపాలి

### ఎమ్మెల్యే గంగుల

కరీంనగర్ జూన్ 27: కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని ఎత్తిపోసి ఎల్ఎండీ జలాశయాన్ని వెంటనే నింపాలని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎల్ఎండీ జలాశయంలో నీటి మట్టం అడుగంటడంతో బీఆర్ఎస్ శ్రేణులు శనివారం వినూత్న నిరసన చేపట్టగా, గంగుల కమలాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు సమయంలో ప్రజలను ఆదుకునేదే కాళేశ్వరం ప్రాజెక్టు అని, బీఆర్ఎస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో ప్రాజెక్టును పూర్తి చేసి సాగు, తాగునీరు అందించిందన్నారు. ప్రస్తుతం ఎల్ఎండీలో కేవలం ఐదున్నర టీఎంసీల నీరు మాత్రమే ఉండటంతో కరీంనగర్ ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. మేడిగడ్డ మరమ్మతులు చేపట్టి, కన్నెపల్లి మోటార్లను ఆన్ చేసి మిడ్‌మానేరు, ఎల్ఎండీ జలాశయాలను నింపాలని కోరారు. ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడి ప్రజలకు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని, లేకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



2వ పేజీలో...

# తెలంగాణకు బంపర్ ఆఫర్

## కేంద్ర కేబినెట్‌లోకి ఇద్దరు..ఓ రెడ్డి..ఓ బీసీ..!

హైదరాబాద్ 27: తెలంగాణపై బీజేపీ సీరియస్‌గానే ఉన్నది అధికారం దక్కించుకోవడమే కేంద్రంగా ఏమి చేయాలో అన్నీ చేయడానికి సిద్ధపడింది. సేమ్ చంద్రబాబు తరహాలో అవును..చంద్రబాబు కూడా ఎక్కడ తగ్గాలో ఎక్కడ నెగ్గాలో తెలిసినవారు పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పుడు..ఏటికి ఎదురీదుతున్నప్పుడు, ఎవరితోనైనా చేతులు కలుపుతాడు అంతిమ లక్ష్యం అధికారం చేజిక్కించుకోవడం.ఇప్పుడు మోడీ, అమిత్ షాల ద్వయం తెలంగాణను తమ ఖాతాలో వేసుకునేందుకు పావులు కదుపుతున్నది. వ్యూహాలకు మరింతగా పదును పెడుతున్నది. మరో రెండు, మూడు రోజుల్లో కేంద్రం చేపట్టబోయే కేబినెట్ పునర్వ్యవస్థీకరణలో తెలంగాణకు రెండు మంత్రి పదవులు దక్కనున్నాయి.ఒక్కటి ఇస్తే అదే పదివేలు అనుకుంటున్నారంతా అలాంటిది రెండు ఇవ్వాలనే కచ్చితమైన నిర్ణయానికి వచ్చినట్టుగా ఢిల్లీ పెద్దలు చర్చించుకుంటున్నారు. ఇందులోనూ సామాజిక



## ఈ నెల 28న నల్గొండ జిల్లాకు సీఎం రేవంత్

### హ్యామ్ రోడ్లకు నేడు సిఎం శంకుస్థాపన
### నల్లగొండ జిల్లా కనగల్లో నేడు శ్రీకారం

నల్లగొండ,జూన్ 27:తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రహదారుల రూపురేఖలను మార్చేలా ప్రభుత్వం భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుడుతోంది. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హ్యామ్) పద్ధతిలో చేపట్టనున్న ఈ ప్రతిష్టాత్మక రోడ్ల నసులకు 28న నల్గొండ జిల్లా కనగల్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్ర చరిత్రలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఈ మెగా రోడ్డు ప్రాజెక్టు కోసం ప్రభుత్వం సుమారు



2వ పేజీలో...

## ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం అమలు చేస్తుంది

### మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ 27: ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కొంతమంది కార్మిక సంఘాల నాయకులు వాస్తవాలను వక్రీకరిస్తూ కార్మికులను, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం బాధాకరమని ఆయన అన్నారు.ఆర్టీసీ సమ్మె సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో లతో కలిసి చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు తో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారులు ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్, లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానా కిషోర్,ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి,ఇతర ఆర్టీసీ ఉన్నతాధికారులు, ప్రతి కార్మిక సంఘం నుంచి ఇద్దరు చొప్పున దాదాపు 30 మంది కార్మిక సంఘాల ప్రతినిధులతో సుదీర్ఘంగా 14 గంటల పాటు చర్చించి అందరి ఆమోదంతో ఏకగ్రీవ నిర్ణయాలు తీసుకున్నామని మంత్రి గుర్తు చేశారు.సమావేశంలో మొత్తం 32 డిమాండ్లలో 29 అంశాలు ఆర్టీసీ యాజమాన్యం పరిధిలో, మూడు అంశాలు ప్రభుత్వ పరిధిలో ఉన్నట్లు నిర్ణయించడం జరిగిందన్నారు.



2వ పేజీలో...


## దర్శకుడు భాగ్యరాజ్ మృతి

చెన్నై27: సినీ ఇండస్ట్రీలో విషాదం నెలకొంది. తమిళ దర్శకుడు నటుడు భాగ్యరాజ్ (73) కన్నుమూసారు. గుండెపోటు కారణంగా అయన మరణించారు. చెన్నైలోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. అయన నటుడిగా, దర్శకుడిగా, రైటర్ గా, స్వరకర్తగా, నిర్మాతగా పలు సినిమాలు అందించారు.తమిళ చిత్ర పరిశ్రమలో బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరుగాంచిన భాగ్యరాజ్ ను ఇండియన్ సినిమాలో 'కింగ్ ఆఫ్ స్క్రీన్ ప్లే' అని పిలుస్తుంటారు . తెలుగులో అల్లరి నరేశ్ నటించిన పెళ్లైంది కానీ' సినిమాకు డైరెక్టర్ గా వ్యవహరించారు. ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, అబ్బాయి గారు సినిమాలకు స్క్రిప్ట్ అందించారు. తెలుగులో భాగ్యరాజ్ చివరి చిత్రం శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన కుబేర.మూడు రోజుల కిందట గోవాలో కుష్బూ కూతురి పెళ్లికి హాజరయిన భాగ్యరాజ్ హఠాన్మరణంతో తమిళ సినీ లోకం ఒక్కసారిగాగ్రాబ్భ్రాంతికి గురైంది. ఎన్నో విజయవంతమైన చిత్రాలను అందించి ప్రేక్షకుల గుండెల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్న భాగ్యరాజ్ చిత్ర పరిశ్రమకు తీరని లోటు. భాగ్యరాజ్ మరణవార్త తెలియగానే కోలీవుడ్తో పాటు సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీకి చెందిన పలువురు ప్రముఖులు, అభిమానులు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నారు. భాగ్యరాజ్ కు శరణ్య భాగ్యరాజ్ (కుమార్తె), శంతను భాగ్యరాజ్( కుమారుడు) ఉన్నారు. పారిజాతం అనే సినిమాతో శరణ్య, సక్కరకట్టి అనే సినిమాతో శంతను సినీరంగంలో ప్రవేశించారు.



## దోర్నాలలో సీఎం చంద్రబాబు పర్యటన

గిద్దలూరు27:ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం యర్రగొండపాలెం నియోజకవర్గం, దోర్నాలలో పర్యటించారు. గంటవానిపల్లెలో వెలిగొండ ప్రాజెక్ట ఫీడర్ కెనాల్ పనుల్ని పరిశీలించారు. అనంతరం నిర్వాసితుల కుటుంబాలకు రూ.300 కోట్ల ఆర్ అండ్ ఆర్ పరిహారం చెక్కును అందించారు. అనంతరం రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.



## సీషెల్స్ చేరుకున్న ప్రధాని మోడీ

### ఘనంగా స్వాగతం పలికిన ప్రవాస భారతీయులు

న్యూఢిల్లీ, జూన్ 27: భారత ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజుల పర్యటన నిమిత్తం సీషెల్స్ వెళ్లారు. శనివారం సాయంత్రం సీషెల్స్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్టుకు చేరు కున్నారు.

మిగతా 2 లో...



## 14 నైబర్ హుడ్ సెంటర్లకు ఉచిత రవాణా..

### ఈ- ఆటోలను ప్రారంభించిన మంత్రి సీతక్క



హైదరాబాద్,జూన్27: దివ్యాంగుల కోసం రాష్ట్రంలోని 14 నైబర్ హుడ్ సెంటర్లకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించే లక్ష్యంతో ఈ-ఆటోల పంపిణీని తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. హెలెన్ కెల్లర్ జయంతి సందర్భంగా దివ్యా ంగుల రవాణా సదుపాయాలను మెరుగుపరిచే లక్ష్యంతో ఈ ఆటోలను పంపిణీ చేయ డం శుభపరిణామమని మంత్రి సీతక్క అన్నారు. దివ్యాంగులు జీవితాన్ని సవాల్ గా స్వీకరిస్తే అసాధారణ విజయాలను సాధించగలరని ఆమె పేర్కొన్నారు.



2వ పేజీలో...

## పౌరసత్వానికి, పాస్పోర్టుకు తేడా తెలియదా..

### బాధ్యతాయుత పదవిలో ఉన్న ఎంపి ఇలాగేనా వ్యాఖ్యలు
### అసదుద్దీన్ వ్యాఖ్యలపై మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, జూన్ 27: ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ భారత పాస్పోర్టులు, పౌరసత్వంపై ఇటీవల చేసిన వ్యాఖ్యలు చట్టపరంగా తప్పుదారి పట్టించేవిగా ఉన్నాయని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒక ప్రజాప్రతినిధిగా, న్యాయవాదిగా ఉన్న అసదుద్దీన్ కు పాస్పోర్టుకు, పౌరసత్వానికి మధ్య ఉన్న చట్టపరమైన తేడాలు తెలిసి ఉండాలని ఆయన హితవు పలికారు. రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో ఉన్నవారు బాధ్యతాయుతంగా మాట్లాడాలని పేర్కొన్న కిషన్ రెడ్డి ప్రజలను తప్పుదారి పట్టించే ముందు అసదుద్దీన్ ఒవైసీ పౌరసత్వ చట్టం 1955, పాస్పోర్ట్ చట్టం 1967లను మరోసారి క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సూచించారు. అసదుద్దీన్ వ్యాఖ్యలు చట్టంపై ఆయనకున్న అవగాహన లోపాన్ని, రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల్లో అయోమయం సృష్టించే ప్రయత్నాన్ని సూచిస్తున్నాయని మండిపడ్డారు. విదేశాంగ



## రెండేళ్లలో 500 నగరాలకు భారత్ ట్యాక్సీ సేవల

గుజరాత్లో ట్యాక్సీ సేవలు ప్రారంభించిన అమిత్ షా రెండేళ్లల్లో 600 నగరాలకు ఈ ట్యాక్సీ సేవలు విస్తరిస్తాయని హోం మంత్రి అమిత్ పా చెప్పారు. గుజరాత్లో తాజాగా చారజ్ ట్యాన్సీ సేవలను ఆయన ప్రారంభించారు. కోఆపరేటివ్ మోడల్ డ్రైవర్లే భాగస్వాములుగా ఉండే ఈ యాప్ ప్రారంభ వేడుకల్లో హోం మంత్రి ప్రసంగిస్తూ ట్యాక్సీ సేవలు ప్రస్తుతం నిత్యావసరంగా మారాయని అన్నారు. రు. భారత్ ట్యాక్సీలో ఇలాంటి శ్రమదోపిడీ ఉండదని హోం మంత్రి హామీ ఇచ్చారు. ఒక వ్యాయమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తుందని అన్నారు. ఇటీవల కాలంలో ఈ రంగం గణనీయంగా విస్తరించిందని అన్నారు. ప్రస్తుతం ద్విచక్రవాహనాలు కూడా జైడ్ ట్యాక్సీలుగా కుంభమేళా లాంటి భారీ ఈవెంట్స్ ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా ప్రైవేటు రైడ్ హెయిలింగ్ యాప్స్ పై కూడా విమర్శలు గుప్పించారు. కార్పొరేట్



2వ పేజీలో...

## తెలంగాణ లో లిక్కర్ అమ్మకాలలో విస్కీదే టాప్

హైదరాబాద్, జూన్ 27: తెలంగాణ మద్యం విక్రయాల్లో అత్యధిక - వాటా విస్కీదేనని గణాంకాలు చెబుతున్నాయి. దక్షిణాది రాష్ట్రాలతో - పోలిస్తే.. తెలంగాణలో మద్యం ప్రియులు.. విస్కీకే ఎక్కువప్రాధాన్యమిస్తున్నారు. ఇక త్వరలోనే తెలంగాణలో మద్యం ధరలు " పెంచేందుకు సర్కార్ ప్రయత్నాలు చేస్తుండటంతో.. విస్కీ లవర్స్కు షాక్ -

## నిండు జీవితానికి రెండు చుక్కలు0-5 సంవత్సరాల లోపు పిల్లలందరికీపోలియో చుక్కలు వేయించాలి

### జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా



కరీంనగర్ 27: జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ పల్స్ పోలియోకు ఏర్పాట్లు పూర్తి నేడునిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లను వైద్య ఆరోగ్య శాఖ ద్వారా పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా ఒక ప్రకటనలో తెలిపారు.వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అర్హులైన 0-5సంవత్సరల పిల్లలకు చుక్కలు వేసేందుకు పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# తెలంగాణకు బంపర్ ఆఫర్

మొదటిపేజీ తరువాయి...

సమీకరణలకు పెద్దపీట వేయనున్నారు. డీకే అరుణ, ఈటల రాజేందర్‌లకు దాదాపుగా కేబినెట్‌లో బెర్త్ ఖరారైందని తెలుస్తోంది. మొదటి నుంచి వీరిద్దరి పేర్లు ప్రధానంగా చర్చలో ఉన్నాయి. కానీ ఇద్దరికీ ఇవ్వడం కష్టమేననే భావన అందరిలో ఉంది. ఇప్పటికే బండి సంజయ్, కిషన్‌రెడ్డిలకు మంత్రి పదవులున్నాయి. మరో ఇద్దరికి ఇవ్వకున్నా, ఈటల రాజేందర్‌కు వస్తుందనే ప్రచారం ఉ ండే. ఆయన బీఆరెస్ పార్టీని వీడిన తరువాత అమిత్ షా అభయం మేరకే బీజేపీలో చేరారు. మల్కాజిగిరి లోక్‌సభ స్థానం నుంచి ఆయన ఎంపీగా గెలిచారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రిగా ఆయనకు అపార అనుభవం ఉంది. బీసీ ముదిరాజ్ కులానికి చెందిన ఈటల రాజేందర్‌కు మాస్ లీడర్‌గా మంచి ఫాలోయింగ్ ఉంది. ఆయన సతీమణి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో ఆ వర్గం నుంచి కూడా ఈటల రాజేందర్‌కు బలమైన మద్దతు లభిస్తోంది. ఈ నేపథ్యంలో ఈటల రాజేందర్‌కు మంత్రి పదవి ఇస్తే పార్టీని మరింత బలోపేతం దిశగా తీసుకెళ్తాడని, బీజేపీని తెలంగాణలో అధికారంలోకి తీసుకురావడం పక్కా అనే సమాచారం కేంద్రానికి ఎప్పటికప్పుడు చేరవేస్తూనే ఉన్నారు. మోడీ, అమిత్ షాలు కూడా ఈటలకు ప్రామిస్ చేసి ఉన్న నేపథ్యంలో సమయం కోసం చూస్తున్నారు. ఇప్పటికే ఆయన్ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని చేయాలనే



ఆలోచన చేసింది అధిష్టానం. కానీ ఇక్కడ కిషన్‌రెడ్డి అడ్డు తగిలాడు. మధ్యే మార్గంగా రాంచంద్రారావును తీసుకొచ్చి, ఆయనకు అధ్యక్ష పగ్గాలు అందించారు. అప్పట్నుంచి పూర్తిగా డిసాప్పాయింటెడ్‌గానే ఉన్నాడు ఈటల. తన పనేదో తాను చేసుకుంటూ పోతున్నాడు. ఎక్కడా వివాదాలు లేవు. పెద్దగా వార్తల్లో లేడు. తన అనుచరగణాన్ని కాపాడుకుంటూ వస్తున్నాడు. పార్టీలో కూడా క్రియాశీలకంగా కనిపించడం లేదు. ఇక్కడి నేతలపై అలకపాన్పెక్కిన ఈటలకు మంత్రి పదవి ఇవ్వడం మూలంగా ఆయన నాయకత్వానికి, పార్టీకి కూడా బూస్టింగ్ ఇచ్చినట్టవుతుందని భావిస్తోంది అధిష్టానం. ఇక డీకే అరుణకు ఇవ్వడం ద్వారా రెడ్డి సామాజికవర్గాన్ని మచ్చిక చేసుకుని పార్టీని అధికారంలోకి తీసుకురావాలనే ఆలోచన ఉంది. డీకే అరుణ మహబూబ్ నగర్ నుంచి ఎంపీగా ఉన్నారు. పార్టీ జాతీయ ఉ పాధ్యక్షురాలిగా కూడా సేవలందిస్తున్నారు

# బీమాతో భరోసా

## సీఎం డిప్యూటీ సీఎం స్పోర్ట్స్ మినిస్టర్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన స్పోర్ట్స్ ఉ ద్యోగులు

హైద్రాబాద్ జూన్27;తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఉద్యోగుల సంక్షేమాన్ని ఉద్యోగుల భద్రతకు భరోసా ఇస్తూ ఉచిత ప్రమాద బీమా రక్షణను కల్పించడం పట్ల తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఉ ద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. రెగ్యులర్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ ఒక రూపాయి అదనపు భారం లేకుండా ఉచిత ప్రమాద బీమా రక్షణ కల్పించడం పట్ల వారు సీఎం రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎల్బీ స్టేడియం లో జరిగిన ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్



అథారిటీ అధికారులు ఉద్యోగులు , సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు కాలేరు సురేష్ మాట్లాడుతూ, ఉచిత ప్రమాద బీమా వల్ల ఉ ద్యోగుల కుటుంబాలకు మనో ధైర్యాన్ని ఇస్తుందని ఈ పథకం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వర్తింపజేయడం వల్ల ఎందరో చిన్న ఉద్యోగులు వారి కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు.

## ఎస్ఆర్ఆర్ కళాశాలలో అన్న అక్క ఇంటర్న్షిప్ ఏఐ, డిజిటల్ లెర్నింగ్ శిక్షణ ముగింపు

**కరీంనగర్ జూన్ 27:** కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ అటానమస్ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'అన్న అక్క మెంటార్షిప్' టీచింగ్ ఇంటర్న్షిప్ కార్యక్రమంలో భాగంగా నాలుగు రోజుల పాటు జరిగిన ఏఐ, డిజిటల్ లెర్నింగ్ శిక్షణ కార్యక్రమం ఘనంగా ముగిసింది. చివరి రోజు బీఎస్సీ బాటనీ, జువాలజీ, మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ, ఫిషరీస్, క్రాప్ ప్రొడక్షన్ విద్యార్థులకు శిక్షణ అందించారు. ముగింపు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ మాట్లాడుతూ, శిక్షణ పొందిన ఐదవ సెమిస్టర్ విద్యార్థులు తమకు కేటాయించిన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ లెర్నింగ్ అంశాలపై మార్గదర్శనం చేయాలని సూచించారు. శిక్షణలో ఏఐ టూల్స్, కోడింగ్, పైథాన్, కంప్యూటేషనల్ థింకింగ్, ఆర్డినో బోర్డు, ఎమర్జింగ్ టెక్నాలజీస్ తదితర అంశాలపై




అవగాహన కల్పించారు. జూలై 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు శిక్షణ పొందిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో 30 గంటలపాటు విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు నోడల్ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వి. నితిన్, వివిధ విభాగాలాధిపతులు, అధ్యాపకులు, శిక్షకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో 500 నగరాలకుభారత్ ట్యాక్సీ సేవల

మొదటిపేజీ తరువాయి...

యాప్లు ఒక క్రమపద్ధతితో శ్రమదోపిడీ చేస్తున్నాయని సమర్పించారు. రవాణా ఆపరేటర్లను డ్రైవర్లుగా పిలవడం కంటే సారథులని పిలుస్తానని చెప్పాడు. ప్రైవేటు ఆపవేటకే అధిక శాతం బాభాలు దండుకుని వర్కర్లను వేధించిన ఘటనలు ఉన్నాయని అన్నారు. వినియోగదారులు, డ్రైవర్లకు ఎలాంటి నష్టం చేకూర్చని వ్యవస్థ ఇదేనని అన్నారు. ఇప్పటికే 7 లక్షల నుంది. డ్రైవర్లు ఈ యాప్ లో భాగస్వాములయ్యారని అన్నారు. సుస్థిర ఆర్థిక భద్రతను సొంతం చేసుకున్నారని అన్నారు. భారత్ ట్యాక్సీలో రేట్లు ఎక్కువగా ఉన్నాయన్న వాదనలను రూడా హోం మంత్రి కొట్టిపారేశారు. ప్రత్యర్థి యాడ్లు రావాలనే వ్యూహాత్మకంగా తమ ధరలను తగ్గిస్తున్నాయని కూడా హోం మంత్ర బంత్రి ఆరోపించారు. దోపించారు. ఈ యాప్ను మార్కెట్ నుంచి తప్పించేందుకు ఈ వ్యూహాన్ని అనులు చేస్తున్నారని ఆరోపించారు. 'నాళ్లు అలా మతకాలం చేయగలరు? భారత్ ట్యాక్సీ అలసిపోదు, యుద్ధ



మైదాదాన్ని వీడరు. నిలిచి పోరాడుతుంది. విజయం సాధిస్తుంది' అని అన్నారు. భారత్ బ్యాక్సీ దీర్ఘకాలిక అభివృద్ధికి సారథులు (జైనర్లు), వినియోగదారులే బాధ్యులని అన్నారు. ఇతర జోఆపరేటివ్ సంస్థలు విజయం సాధించిన వైనాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు.

# పల్స్ పోలియోకు ఏర్పాట్లు పూర్తి

**జిల్లా కలెక్టర్ కె. హైమావతి.**

సిద్దిపేట27: నేడు నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లను వైద్య ఆరోగ్య శాఖ ద్వారా పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ కె. హేమావతి ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా జిల్లా వ్యాప్తంగా 94,321 అర్హులైన 0-5సంవత్సరల పిల్లలకు చుక్కలు వేసేందుకు 568 పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు, కార్యక్రమం విజయవంతం కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధన్ రాజ్ నేతృత్వంలో 57 మంది సూపర్వైజర్ల, డివై, డీఎంహెచ్వో లు, ప్రోగ్రామ్ ఆఫీసర్ల పర్యవేక్షణలో 32 ట్రాన్సస్ట్ పాయింట్లను బస్టాండు, రైల్వేస్టేషన్లో, పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాట్లు చేపట్టామన్నారు. ఇవే కాకుండా మొబైల్ టీం ల ద్వారా సమస్యాత్మక ప్రదేశాల్లో ఇటుక బట్టీలు, భవన నిర్మాణ రంగాల ప్రాంతంలో, సిమెంట్ ఫ్యాక్టరీలు, క్వారీలు, బిక్షాటన కొరకు వలస వచ్చిన వారి అర్హులైన పిల్లలను గుర్తించి చుక్కలు వేస్తారని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్యం కేంద్రాలు, బస్తీ దవాఖాన్ లో, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు తదితర ప్రాంతాల్లో పోలియో



చుక్కల పంపిణీ కేంద్రాలను సిద్ధం చేశామని చెప్పారు. అప్పుడే పుట్టిన బిడ్డను మొదలుకొనిఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలనే లక్ష్యంతో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బందికి శిక్షణతో పాటు అవసరమైన సూచనలు అందించామని తెలిపారు.

# తెలంగాణ లో లిక్కర్ అమ్మకాలలో విస్కీదే టాప్

మొదటిపేజీ తరువాయి...

తప్పదనే వాదనలువినిపిస్తున్నాయి. మద్యం ధరల పెంపు ప్రతిపాదనలతోమందుబాబుల్లో తెలియని ఆందోళన నెలకొంది. తెలంగాణలోని ఏ వైన్స్, ఏ బార్లోకి వెళ్లినా విస్కీ అమ్మకాలే ఎక్కువగా ఉంటాయి. ప్రస్తుతం వేసవి కాలం సందర్భంగా ఎండవేడిమిని తట్టుకునేందుకు మద్యం ప్రియులు.. చల్లని బీర్లు తాగుతున్నా.. విస్కీ అమ్మకాలే అత్యధికంగా ఉన్నాయని లెక్కలు చెబుతున్నాయి. తెలంగాణ మద్యం మార్కెట్లో విస్కీదే సింహభాగం ఉంటుంది. తక్కువ ధర బ్రాండ్ల మద్యం దగ్గరి నుంచి ఖరీదైన బ్రాండ్ల వరకు మందుబాబులు విస్కీకే ఓటేస్తున్నారు. మరీ ముఖ్యంగా దక్షిణ భారతదేశ రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో విస్కీ వినియోగం అత్యధికంగా ఉంది. ఇదే సమయంలో.. త్వరలోనే రాష్ట్రంలో మద్యం ధరలు పెంచేందుకు అధికారులు కసరత్తులు చేస్తున్న నేపథ్యంలో విస్కీ ప్రియుల జేబుకు చిల్లు తప్పదనే వాదనలు వ్యక్తం అవుతున్నాయి. 2026లో మద్యం మార్కెట్ గణాంకాల ప్రకారం.. తెలంగాణలో అమ్ముడు అవుతున్న ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్లో ఖ 5 - విస్కీవాటా ఏకంగా 84.89 శాతం ఉన్నట్లు వెల్లడైంది. దీంతో దేశంలోనే - అత్యంత ఎక్కువ విస్కీ విక్రయించే రాష్ట్రాల్లో తెలంగాణ కూడా ఒకటిగా నిలిచింది. ఇది కర్ణాటకలో 76.50 శాతం, ఆంధ్రప్రదేశ్లో 55 శాతం మాత్రమే ఉంది. మరోవైపు.. తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాల్లో ఇప్పటికీ బ్రాండీ వినియోగమే ఎక్కువగా ఉండటం గమనార్హం. 3 హైదరాబాద్ లోని బటీ, సర్వీస్ సెక్టార్ ఉద్యోగుల్లో పెరుగుతున్న డిమాండ్ కారణంగా బ్రీజర్ల వాటా 3.32 శాతంగా నమోదైనట్లు గణాంకాలు 3 పేర్కొంటున్నాయి. తెలంగాణలో విస్కీ అంటే కేవలం మద్యం మాత్రమే కాదని.. సామాజిక జీవనంలో ఒక భాగమైపోయిన అలవాటు గా మరిపోయేందని చెప్పవచ్చు. మద్యం ధరలు పెరిగితే.. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలోని కుటుంబాలు, రిటైల్ వ్యాపారులు, హాస్పిటాలిటీ రంగంపై ప్రభావం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణలో మీడియం, ప్రీమియం విస్కీ బ్రాండ్లకు క్రమంగా డిమాండ్ పెరుగుతోంది. మొత్తం విస్కీ అమ్మకాల్లో 45.9 శాతం క్వార్టర్ రూ.170 నుంచి రూ.260 మధ్య ధర కలిగిన బాటిళ్లే



ఉండటం గమనార్హం. ఇక రూ.110 ధర కలిగిన క్వార్టర్ల వాటా 22.69 .. . 140-160 6 2 21.07 అమ్మకాలు అయినట్లు లెక్కలు చెబుతున్నాయి. అదే సమయంలో రూ.270-రూ.350 ధరల ప్రీమియం విస్కీల వాటా 6.54 శాతం కాగా.. రూ.350 కంటే ఎక్కువ ధర కలిగిన ప్రీమియం బ్రాండ్ల వాటా 3.8 శాతంగా ఉంది. తెలంగాణలో అమ్ముడయ్యే ప్రతీ 10 ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్ బాటిళ్లలో దాదాపు 9 బాటిళ్లు విస్కీయే కావడం విశేషం. ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్లో విస్కీ తర్వాత బ్రాందీ నిలిచింది. బ్రాందీ వాటా కేవలం 9.21 శాతం మాత్రమే ఉంది. ఆ తర్వాత వోడ్కా 1.24 శాతం, వైన్ 0.88 శాతం, రమ్ 0.32 శాతం, జిన్ 0.09 శాతం, లిక్యూర్ 0.04 శాతం, టెకిలా కేవలం 0.01 శాతం మాత్రమే వాటాను కలిగి ఉన్నాయి. ఒకప్పుడు దక్షిణ భారత రాష్ట్రాల్లో బ్రాందీకి భారీగా డిమాండ్ ఉ ండేది. అయితే తెలంగాణలో ప్రస్తుతం అది భారీగా తగ్గిపోయింది. బ్రాందీ విభాగంలో కూడా రూ.150 నుంచి రూ.200 మధ్య ధరల ఉత్పత్తులే 63.99 శాతం అమ్మకాలను సాధిస్తున్నాయి. మరోవైపు.. తెలంగాణలో బీర్ అమ్మకాల్లో కూడా కీలక మార్పులు కనిపిస్తున్నాయి. ఇప్పటివరకు స్ట్రాంగ్ బీర్కు ఎక్కువ ఆదరణ ఉ ండగా.. ప్రస్తుతం లైట్ బీర్ వైపు మందుబాబులు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. మొత్తం బీర్ అమ్మకాలలో లైట్ బీర్లు 55.97 శాతం ఉండగా.. 44.03 శాతం స్ట్రాంగ్ బీర్ల వాటా నమోదైంది. మార్కెట్ వర్గాల ప్రకారం.. తక్కువ ఆల్కహాల్ ఉన్న పానీయాల వైపు యువత మొగ్గు చూపుతున్నారని తెలుస్తోంది.

## నిండు జీవితానికి రెండు చుక్కలు0-5 సంవత్సరాల లోపు పిల్లలందరికీపోలియో చుక్కలు వేయించాలి

మొదటిపేజీ తరువాయి...

కార్యక్రమం విజయవంతం కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నేతృత్వంలో బస్టాండు, రైల్వేస్టేషన్లో, పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఇవే కాకుండా మొబైల్ టీంల ద్వారా సమస్యాత్మక ప్రదేశాల్లో ఇటుక బట్టీలు, భవన నిర్మాణ రంగాల ప్రాంతంలో, సిమెంట్ ఫ్యాక్టరీలు,క్వారీలు, బిక్షాటన కొరకు వలస వచ్చిన వారి అర్హులైన పిల్లలను గుర్తించి చుక్కలు వేస్తారని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్యం కేంద్రాలు, బస్తీ దవాఖాన్ లో,అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు తదితర ప్రాంతాల్లో పోలియో చుక్కల పంపిణీ కేంద్రాలను సిద్ధం చేశామని చెప్పారు. అప్పుడే పుట్టిన బిడ్డను మొదలుకొనిఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలనే లక్ష్యంతో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బందికి శిక్షణతో పాటు అవసరమైన సూచనలు అందించామని తెలిపారు. దూర ప్రాంతాలు,వలస కుటుంబాల పిల్లలను కూడా గుర్తించి ఒక్క చిన్నారి కూడా 'మిస్' కాకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని చెప్పారు. తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. గతంలో పోలియో చుక్కలు వేసినా మరోసారి వేయించడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి మరింత పెరుగుతుందని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు.

## ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం అమలు చేస్తుంది

మొదటిపేజీ తరువాయి...

యాజమాన్యం పరిధిలో ఉన్న 29 అంశాల పరిష్కారానికి ఈడి ల కమిటీ ద్వారా ఇప్పటికే చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పరిధిలో ఉన్న మూడు కీలక అంశాలైన ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికలు, 2021 పీఆర్సీ, ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం. పీఆర్సీ విషయంలో ప్రభుత్వం ప్రకటించిన 11 శాతం జూలై నెల జీతాల నుంచే అమల్లోకి రానుందని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల మొదటి డిమాండ్ ఆర్టీసీ గుర్తింపు సంఘాలు ఎన్నికలు అని ఇప్పుడు మాట మార్చి ప్రజలను,కార్మికులను పక్కదోవ పట్టించడం సరికాదన్నారు. ఆర్టీసీ విలీనానికి సంబంధించి విధివిధానాలు రూపొందించే అధికారుల కమిటీలో కార్మిక ప్రతినిధులు తప్పనిసరిగా ఉండాలని సమావేశంలో కార్మికులు ఏకగ్రీవంగా నిర్ణయించారని మంత్రి పేర్కొన్నారు. అయితే ఆ కమిటీలో ఉండే కార్మిక నాయకులు గుర్తింపు పొందిన సంఘం నుంచి ఉండాలంటే ముందుగా గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించాలనే నిర్ణయం అందరి సమక్షంలో తీసుకున్నామని వెల్లడించారు.

# పౌరసత్వానికి, పాస్పోర్టుకు తేడా తెలియదా..

మొదటిపేజీ తరువాయి...

మంత్రిత్వ శాఖ ఇచ్చిన వివరణను కొందరు తప్పుగా చిత్రీకరిస్తున్నారని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. విదేశాంగ శాఖ వివరణ ప్రకారం భారత పాస్పోర్టు విలువలేనిదని అర్థం కాదని, పాస్పోర్టు ఒక్కటే భారత పౌరసత్వానికి తుది, ఖచ్చితమైన ఆధారం కాదని మాత్రమే ప్రభుత్వం పేర్కొందని ఆయన వివరించారు. భారత పౌరసత్వం అనేది ఎల్లప్పుడూ భారత రాజ్యాంగం, పౌరసత్వ చట్టం 1955 ప్రకారమే నిర్ణయించబడుతుందని స్పష్టం చేశారు. పాస్పోర్ట్ చట్టం 1967 ప్రకారం పాస్పోర్టు అనేది ప్రధానంగా విదేశీ ప్రయాణాల కోసం ఉపయోగించే ఒక పత్రం (సజీల ఆనీఇ బీపనిబి) మాత్రమేనని కేంద్ర మంత్రి తెలిపారు. ఆ చట్టంలోని సెక్షన్ 20 ప్రకారం.. ప్రజాహితం దృష్ట్యా భారత పౌరుడు కాని వ్యక్తికి కూడా కేంద్ర ప్రభుత్వం పాస్పోర్టు లేదా ట్రావెల్ డాక్యుమెంట్ను జారీ చేసే ప్రత్యేక అధికారాన్ని కలిగి ఉ ంటుందని గుర్తుచేశారు. గతంలో కూడా ఇటువంటి ప్రత్యేక సందర్భాలు ఉన్నాయని, అందువల్ల పాస్పోర్టును మాత్రమే పౌరసత్వానికి తుది ప్రాతిపదికగా పరిగణించలేమని చెప్పారు. ఇది ఇప్పటికప్పుడు తెచ్చిన కొత్త నిబంధన కాదని, 1967లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఈ చట్టం అమల్లోకి వచ్చిందని తెలిపారు. దాదాపు 60 ఏళ్లుగా అమల్లో ఉన్న చట్టపరమైన అంశాన్ని ఇప్పుడు మోదీ ప్రభుత్వంపై నెట్టడం అవగాహన లోపమో, లేదా వాస్తవాలను దాచిపెట్టే కుట్రో అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పౌరసత్వ చట్టం 1955 ప్రకారం ఒక వ్యక్తికి భారత పౌరసత్వం అనేది జననం, వంశపారంపర్యం, నమోదు లేదా నేచురలైజేషన్ ప్రక్రియల ద్వారా మాత్రమే లభిస్తుందని కిషన్ రెడ్డి వివరించారు. గతంలో 2013లో బొంబాయి హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ.. పాస్పోర్టు, జనన ధృవీకరణ పత్రం వంటి పత్రాలు మాత్రమే పౌరసత్వాన్ని నిరూపించడానికి పూర్తిగా సరిపోవని న్యాయస్థానం స్పష్టం చేసిందని, దేశంలోని ఇతర హైకోర్టులు కూడా ఇదే సూత్రాన్ని అనుసరించాయని గుర్తుచేశారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎలాంటి కొత్త విధానాన్ని లేదా నిబంధనను ప్రకటించలేదని, దేశ చట్టాలు, న్యాయస్థానాలు ఇప్పటికే స్పష్టం చేసిన పాత అంశాన్నే మరోసారి పునరుద్ఘాటించిందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఈ నెల 28న నల్గొండజిల్లాకు సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి...

రూ.13,006 కోట్ల భారీ బడ్జెట్ను కేటాయించింది. దీని ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రధాన ప్రాంతాలను అనుసంధానిస్తూ వేగవంతమైన, సుర క్షితమైన, అత్యాధునిక రవాణా సౌకర్యాలను ప్రజ లకు అందుబాటులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మెగా ప్రాజెక్టులో భాగంగా మొదటి విడత కింద రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6,092 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న 441 రోడ్లను అభివృద్ధి చేయనున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య రవాణా వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు, వాణిజ్య పరంగా కీలకమైన మార్గాలను బలోపేతం చేసేందుకు ఈ నిధులను ఖర్చు చేయనున్నారు. హ్యామ్ విధానం లో చేపట్టడం వల్ల పనులు అత్యంత నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తవుతాయని అధికారులు భావిస్తున్నారు. ప్రయాణ సమయాన్ని తగ్గించడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ ఈ రహదారుల రూపకల్పన జరిగింది. కనగల్లో జరిగే ఈ శంకుస్థాపన కార్యక్రమానికి మంత్రులు, ఉ న్నతాధికారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరు కానున్నారు. ఈ పనులు పూర్తయితే తెలంగాణలో మౌలిక వసతుల రంగం సరికొత్త మైలురాయిని అధిగమిస్తుందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది.

## సీషెల్స్ చేరుకున్న ప్రధాని మోడీ

మొదటిపేజీ తరువాయి...

అక్కడ ఆయనకు ఘన స్వాగతం లభించింది. ప్రవాస భారతీయులు.. భారతీయ సంప్రదాయ నృత్యాలతో ఆయనకు స్వాగతం పలికారు. ఎయిర్పోర్టులోని జనం మోదీ, మోదీ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సీషెల్స్ ఎయిర్పోర్టులో తనకు లభించిన ఘన స్వాగతంపై ప్రధాని మోదీ ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. పోస్టులో.. 'అద్భుతమైన సాంస్కృతిక అనుబంధం. సీషెల్స్ ఎయిర్పోర్టులో లభించిన స్వాగతంలో కచ్ డ్యాన్స్ కూడా భాగమైంది. మన ప్రవాస భారతీయులు భారతదేశంలోని వివిధ ప్రాంతాల సంస్కృతులను కాపాడుకుంటున్న తీరు నిజంగా అభినందనీయం' అని పేర్కొన్నారు. ఇక, పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య జరిగిన పలు ఒప్పందాలపై ప్రధాని మోదీ సంతకాలు చేశారు. అనంతరం బొటానికల్ గార్డెన్ కు వెళ్లారు. 194 ఏళ్ల తాబేలును వీక్షించారు. ఆ తర్వాత ప్రవాస భారతీయులతో మోదీ సమావేశం అయ్యారు.

జననినాదం
ఆదివారం 28 జూన్ 2026

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కె.హరిత



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 27:** జిల్లాలోని పిల్లల భవిష్యత్తును పోలియో మహమ్మారి బారి నుండి రక్షించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నేడు జిల్లావ్యాప్తంగా 'పల్స్ పోలియో' చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కె హరిత అన్నారు శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాటు చేసిన గోడ ప్రతులను పోస్టర్లను ఆవిష్కరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. సీతారాం వైద్య సిబ్బందితో కలిసి ప్రారంభిస్తున్నామని అన్నారు.జిల్లాలోని పిల్లల తల్లిదండ్రులు 0 నుండి 5 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న ప్రతి చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి. మన జిల్లాలో ఈ వయస్సు కలిగిన 46,516 మంది పిల్లలను గుర్తించి, అందరికీ చుకతెలిపారు అందేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. దీనికోసం జిల్లావ్యాప్తంగా 3,101 వ్యాక్సిన్ వైల్స్, 667 పోలియో బూత్‌లు, 14 ట్రాన్సిట్ పాయింట్లు, 22 మొబైల్ బృందాలు, మరియు 86 రూట్ సూపర్‌వైజర్లను అందుబాటులో ఉంచాము. అన్ని పీ హెచ్ సి , పీపి యూనిట్లు, గ్రామాలు మరియు బూత్‌లలో సిబ్బంది సిద్ధంగా ఉన్నారు. ఈ బృహత్తర కార్యం కోసం మొత్తం 2,668 మంది వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది పనిచేస్తున్నారు. పోలియో చుక్కల కార్యక్రమం ఉదయం 7నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిరంతరాయంగా కొనసాగుతుంది.ఇటుక బట్టీల్లో పనిచేసే కుటుంబాలు, వలస కార్మికులు, సంచార జాతులు, నిర్మాణ కార్మికులు, మత్స్యకారులు, పట్టణ శివారు ప్రాంతాలు, కొత్త కాలనీలు మరియు వ్యవసాయ క్షేత్రాల్లో నివసించే హైరిస్క్ వర్గాల పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాం. ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా చుక్కల మందు వేయాలని ఇప్పటికే ఆరోగ్య సిబ్బందిని ఆదేశించడమైనది.ఈ రోజు సాధారణ ఇమ్యునైజేషన్‌లో భాగంగా పోలియో వ్యాక్సిన్ తీసుకున్నప్పటికీ, రేపు జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో మళ్లీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించుకోవాలి.పోలియో రహిత సమాజ స్థాపన కోసం తల్లిదండ్రులందరూ బాధ్యతగా తమ 5 సంవత్సరాల లోపు పిల్లలను సమీపంలోని పోలియో బూత్‌కు తీసుకువచ్చి, తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

# అర్హత కలిగిన దివ్యాంగులకు మాత్రమే సదరం ధ్రువపత్రాలు



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 27:** సదరం - యు డి ఐ డి శిబిరాల నిర్వహణలో అర్హత కలిగిన దివ్యంగులకు మాత్రమే ధ్రువపత్రాలు జారీ చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్, సెర్ప్ సి.ఈ.ఓ. దివ్య దేవరాజన్ అన్నారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సదరం శిబిరాల నిర్వహణ, యు డి ఐ డి పోర్టల్ పార్ట్ బి వివరాల నమోదు, అటెండెన్స్ మార్కింగ్, దివ్యాంగుల హాజరు, పోర్టల్ లో వెయిటింగ్ లిస్ట్ ఉన్నవారికి వైద్య శిబిరం అసెస్మెంట్ షెడ్యూల్ కేటాయింపు అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఈ.ఓ. మాట్లాడుతూ ప్రతి నెల నిర్వహించే సదరం- యు డి ఐ డి శిబిరాలను పారదర్శకంగా నిర్వహించాలని, అర్హత కలిగిన దివ్యాంగులకు మాత్రమే ధ్రువపత్రాలు జారీ చేయాలని తెలిపారు. పెండింగ్ దరఖాస్తులు లేకుండా పరిష్కరించాలని, ప్రతినెలా తప్పనిసరిగా ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి నెల మండలానికి ఒక గ్రామం చొప్పున దివ్యాంగుల గుర్తింపు, సదరం ధ్రువపత్రం లేని వారికి మీ సేవలో నమోదు, లోకో మోటర్, ఈ ఎన్ టి, కంటి శిబిరాల నిర్వహణ, బేరా, సౌండ్ ప్రూఫ్ పరికరాల లభ్యత, వినియోగం అంశాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య మాట్లాడుతూ మీ-సేవ ద్వారా సదరం శిబిరం కొరకు అందిన దరఖాస్తులను క్రమ సంఖ్య వారీగా పరిశీలించి అభ్యర్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, వైద్య పరీక్షల నిర్వహణలో ప్రభుత్వ నియమ నిబంధనలను అమలు చేస్తున్నామని, వైద్య పరీక్షలు పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.ఓ. శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ కె. హరిత

### గైర్హాజరు వైద్యులు, పర్యవేక్షకులకు షోకాజ్ నోటీసుల జారీ



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 27:** వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశమున్నందున ప్రభుత్వ ఆసుపత్రుల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆమె వార్డులు, మందుల నిల్వలు, హాజరు పట్టిక, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు వైద్య రంగాన్ని బలోపేతం చేస్తోందని అన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులు నిర్వర్తించాలని సూచించారు. వర్షాకాలంలో వ్యాధుల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని చెప్పారు.ఆసుపత్రి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా, చెత్త పేరుకుపోకుండా పారిశుధ్య పనులను నిరంతరం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. హాజరు పట్టికను పరిశీలించిన సందర్భంగా గైర్హాజరైన వైద్యులు, ఆసుపత్రి పర్యవేక్షకులపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో పాటు ఉన్నతాధికారులకు చర్యల కోసం సిఫారసు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# మున్నూరు కాపు సంఘ భవనానికి స్థలం కేటాయించాలి సుగుణక్కకు వినతి పత్రం

**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 27:** ఆసిఫాబాద్ పట్టణ మున్నూరు కాపు సంఘం కార్యవర్గ సభ్యులు, కులబాంధవులు శనివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, జిల్లా ఏర్పడి చాలా సంవత్సరాలు అయినా ఇతర కుల సంఘాలకు భవనాలు ఉండగా, మున్నూరు కాపు సంఘానికి మాత్రం సొంత భవనం లేకపోవడం బాధాకరమన్నారు. ఆసిఫాబాద్ పట్టణంలో 5 వేలకు పైగా మున్నూరు కాపు సామాజిక వర్గ ప్రజలు ఉన్నారని తెలిపారు.సంఘ భవన నిర్మాణం కోసం 10 గుంటల స్థలం కేటాయించి, నిర్మాణానికి చొరవ తీసుకోవాలని కోరారు. అలాగే వ్యవసాయాన్ని గుర్తిస్తూ జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో ఒకదానికి "రైతు కూడలి" అని పేరు పెట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.సమస్యలను ప్రభుత్వ



దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఆత్రం సుగుణక్క హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం సలహాదారులు అనిశెట్టి సదాశివ్, పట్టణ అధ్యక్షులు డెగల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి వోరగంటి సంతోష్ కుమార్, కోశాధికారి గోనే వినేష్, మహిళా అధ్యక్షులు కొండు భారతి, అధ్యక్షులు గడ్డల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పకడ్బందీగా అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 27:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల 37, 51, 40 డివిజన్ లలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను మండల తహసిల్దార్ రఫతుల్లా, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు అందిస్తున్న ఎన్యుమరేషన్ ఫారాల ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. జూలై 24వ తేదీ వరకు నిర్వహించే సమగ్ర సవరణ ఇంటింటి కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని, ఈ క్రమంలో బూత్ స్థాయి అధికారులు ఓటర్ల వద్దకు వెళ్లిన సమయంలో ఎన్యుమరేషన్ ఫారం అందించినప్పుడు బి ఎల్ ఓ



యాప్ లో మార్క్ చేయాలని తెలిపారు. సదరు ఓటరు ఎన్యుమరేషన్ ఫారం నింపిన తరువాత తిరిగి సేకరించి యాప్ లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. మరణించిన వారు, గ్రామం వదిలి వెళ్ళిన వారు, 2 అంతకు మించి ఎపిక్ కార్డులు కలిగి ఉండడం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఒకరికి ఒక ఓటరు గుర్తింపు కార్డు మాత్రమే ఉండేలా స్పష్టమైన జాబితా రూపొందించాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలు నింపిన తరువాత తిరిగి సేకరించి బి ఎల్ ఓ యాప్ లో ఎలాంటి పొరపాట్లు లేకుండా వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని, ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రక్రియను నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సదరం శిబిరాలు పారదర్శకంగా నిర్వహించాలి

## కలెక్టర్ కె. హరిత ఆదేశం



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 27:** సదరం--యూడీఐడీ శిబిరాలను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించి అర్హులైన దివ్యాంగులకు మాత్రమే ధ్రువపత్రాలు జారీ చేయాలని కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. ప్రతి నెలా నిర్వహించే ప్రత్యేక శిబిరాల్లో పెండింగ్ దరఖాస్తులు లేకుండా సత్వర పరిష్కారం చూపాలని సూచించారు.శనివారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కేంద్రంలోని కలెక్టర్



కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీసేవ ద్వారా వచ్చిన సదరం దరఖాస్తులను క్రమ సంఖ్య వారీగా పరిశీలించి దరఖాస్తుదారులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పరీక్షలు నిర్వహించి పూర్తి పారదర్శకతతో ధ్రువపత్రాలు జారీ చేయాలని ఆదేశించారు. వినికిడి లోపం ఉన్న దివ్యాంగుల కోసం అవసరమైన హియరింగ్ ఎయిడ్ పరికరాల అంచనా వ్యయ వివరాలను సిద్ధం చేయాలని, మీసేవ ఆపరేటర్లకు దరఖాస్తుల నమోదు ప్రక్రియపై ప్రత్యేక అవగాహన కల్పించాలని సూచించారు.

# విద్యార్థులకు పలకల పంపిణీ

**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి 27:** కెరమెరి మండలంలోని కొత్తగూడ (సాకడ) గ్రామంలో గత 25 ఏళ్లుగా మూతపడిన ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల శనివారం తిరిగి ప్రారంభమైంది. ఈ సందర్భంగా పెందోర్ శ్యాంరావు పటేల్ సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు విరాళంగా పలకలు పంపిణీ చేశారు.పిల్లలు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని నిర్వాహకులు సూచించారు. ఎన్నాళ్లుగానో మూతపడిన పాఠశాల పునఃప్రారంభం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల పునరుద్ధరణకు చొరవ తీసుకుని సహకరించిన పెందోర్ శ్యాంరావు పటేల్ సేవా సమితి, ఎస్ఈఆర్పీ అధికారులు, మీడియా ప్రతినిధులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు




పెందోర్ శ్రీనివాస్, ఎస్ఈఆర్పీ సిబ్బంది చాహ్కటి శ్యాంరావు, మాజీ ఎంపీపీ పెందోర్ మోతిరాం, సర్పంచ్ తుంరం లచ్చు, పంచాయతీ కార్యదర్శి గణేష్, మాజీ సర్పంచ్ తొడసం జగన్నాథ్ రావు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వద్దు ఆరోగ్యం ముద్దు

డ్రగ్స్ విక్రయం వినియోగం సమాజంలో దురాచారంగా ప్రభిలింది పిల్లలు యువకులుడ్రగ్స్అడిక్ట్ తో సమాజంలో హింసోన్మాదం పెట్రేగి పోతోంది డ్రగ్స్ కేంద్ర నాడీ వ్యవస్థస పైప్రభావం చూపి మనిషిని దీర్ఘకాలిక ఆరోగ్యసమస్యల సుడిగుండంలోకి నెట్టేస్తుందిజీర్ణ వ్యవస్థ దెబ్బతిని శరీరం శుష్కించి రోగాలు విజృంభిస్తాయి రోగ నిరోధక వ్యవస్థ దెబ్బతిని మరణ మృదంగం మోగుతుంది లివర్ పై ఒత్తిడి పెరిగిపనిచేయని స్థితి వస్తుంది గుండె వేగంలో మార్పులువస్తాయి గుండెపోటుతో మరణాలు సంభవిస్తాయిజ్ఞాపక శక్తి క్షీణిస్తుంది ఒత్తిడి పెరిగి ఏకాగ్రత నశించి హింసాత్మక ఆలోచనలు పురుడు పోసుకొని ప్రగతి మందగిస్తుంది. మెదడు దెబ్బతిని మూర్ఛ వ్యాధి వస్తుంది 60 ఏళ్ల క్రితమే మనుషులు మత్తుకు మరిగినట్లు చరిత్ర చెబుతుందిగంజాయి హీరాయిన్ వివిధ రూపాల్లో లభించే డ్రగ్స్పిల్లలు యువతవిచ్చలవిడిగా వినియోగించిడ్రగ్స్ బారిన పడి తమ బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారుమానవీయ విలువలు నైతిక విలువలు ఆరోగ్యసూత్రాలను పాఠశాలకళాశాల స్థాయిలో పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి విద్యాసంస్థల్లో కౌన్సెలింగ్‌కేంద్రాలను ఏర్పాటుచేయాలి స్వచ్ఛంద సంస్థలు మహిళా యువజన స్వశక్తి సంఘాలుఅంగన్వాడీ కేంద్రాల్లో వారానికి ఒకసారి సైక్రియాటిస్టులు వైద్య నిపుణులు చేత ఆరోగ్య అవగాహన సదస్సులు నిర్వహించాలి.డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రజా చైతన్యం జాగృతి కలిగించిన వ్యక్తులకు సంస్థలకుఅవార్డ్స్ ఇచ్చి ప్రోత్సాహించాలి.డ్రగ్స్ వల్ల వచ్చే నష్టాల పట్ల సదస్సులు నిర్వహించిమనో చైతన్యాన్ని కలిగించాలి.

రెండు తెలుగు రాష్ట్రాల్లో డ్రగ్స్ నిర్మూలనకు ఈగల్



పేరుతో ప్రత్యేక కార్యాచరణప్రవేశ పెట్టడం అభినందనీయం ప్రభుత్వం పోలీస్ వ్యవస్థటీవీ ఎలెక్ట్రానిక్ సోషల్ మీడియా ప్రచార ప్రసారసాధనాలు పౌరసమాజం తల్లితండ్రుల సమష్టి కృషితో డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు ఉద్యమించాలి.

నేదునూరికనకయ్య అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
మాజీ కరస్పాండెంట్ జస్టిస్ కుమారయ్య
లా కాలేజ్ కరీంనగర్ (ఉమ్మడి
ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్
జస్టిస్ కుమారయ్య 1969 బి1971)
మాజీ ఎన్ ఎస్ ఎస్ అధికారి(ఎన్
ఎస్ ఎస్ బెస్ట్ యూనిట్
అవార్డ్ గ్రహీత) కరీంనగర్
944024577



# ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాశాఖ అధికారి పి.చంద్రయ్య



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 27:** అన్ని ప్రభుత్వ పాఠశాలలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాశాఖ అధికారి పి.చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు, ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాళ్ళు, యు ఆర్ ఎస్ టి జి ఆర్ ఐ ఈ, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పాఠశాల నుంచి అడ్మిషన్లను నమోదు చేయాలని, ఉపాధ్యాయులు, విద్యార్థుల ఎఫ్ ఆర్ ఎస్ హాజరు100 శాతం నమోదు ఉండాలని, ప్రభుత్వ పాఠశాలలలో వసతులు పెరిగినందున విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసి పాఠశాలలో నమోదు సంఖ్యను పెంపొందించాలని తెలిపారు. పాఠశాలలలో నమోదైన ప్రతి విద్యార్థికి అపార్ జనరేట్ చేయాలని, ప్రతి విద్యార్థికి ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు అందించామని, త్వరలోనే 2 జతల యూనిఫామ్స్ అందించడం జరుగుతుందని తెలిపారు. మండల విద్యాధికారులు ప్రైవేటు పాఠశాలను తనిఖీ చేయాలని, జీరో ఎన్రోల్మెంట్ పాఠశాలలు 4 పున: ప్రారంభించామని, ప్రీ ప్రైమరీ పాఠశాలలకు త్వరలోనే ఇన్స్ట్రక్టర్లను నియమిస్తామని, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో 100 శాతం నమోదు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. విద్యార్థులను యుడైస్ ప్లస్ లో నమోదు చేయాలని, ప్రభుత్వం విద్యారంగంలో కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని, ఉన్నత చదువులు అభ్యసించేలా విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అదనపు సంచాలకులు లలిత, సెక్టోరియల్ అధికారులు ఎం.భరత్ కుమార్, కె.కృష్ణమూర్తి, జై సత్తయ్య, కె విజయలక్ష్మి, ఏ రాజ్ కుమార్, అన్ని మండలాల విద్యాధికారులు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ-మైదానం బోర్డర్ రోడ్డు అధ్వాన్నం

: పట్టించుకోని కూటమి ప్రభుత్వంగుంతలమయం, బురదమం

: నరకయాతన పడుతున్న గోపాలపురం, ఇందుకురు పేట ప్రజ



**గోకవరం, దేవీపట్నం 27:** గోకవరం మండలం గోపాలపురం నుంచి ఇందుకురు పేటకు వెళ్లే ప్రధాన రహదారి ప్రయాణికుల పాలిట శాపంగా మారింది. ఏజెన్సీకి మైదాన ప్రాంతానికి బోర్డర్‌గా ఉన్న ఈ కీలక రోడ్డు చిన్నపాటి వర్షానికే పూర్తిగా బురదమయంగా మారి, పెద్ద పెద్ద గుంతలతో నిండిపోయి చెరువును తలపిస్తోంది.ఫోటోల్లో స్పష్టంగా కనిపిస్తున్నట్లు రోడ్డు మొత్తం నీటి గుంతలు, బురదతో నిండిపోయింది. ద్విచక్ర వాహనదారులు జారిపడుతున్నారు, పాదచారులు అడుగు తీసి అడుగు వేయలేని దుస్థితి. ఆటోలు, ట్రాక్టర్లు కూడా ఈ గుంతల్లో కూరుకుపోతున్నాయి. కూటమి ప్రభుత్వంపై ప్రజల ఆగ్రహంఏజెన్సీ-మైదానం బోర్డర్‌లో ఉన్న మా రోడ్డును ఎవరూ పట్టించుకోవడం లేదు. ప్రతి వర్షాకాలంలో ఇదే బాధ. పిల్లలు స్కూల్‌కు వెళ్లాలన్నా, పేషెంట్లను ఆసుపత్రికి తీసుకెళ్లాలన్నా ఈ బురదలోనే నడవాలి. కూటమి ప్రభుత్వం వచ్చినా మా రోడ్డు సమస్యను పట్టించుకోవడం లేదు. అధికారులు, నాయకులు వచ్చి చూసి వెళ్లడం తప్ప పరిష్కారం చూపడం లేదు" అని ఇందుకురు పేట గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గోపాలపురం, ఇందుకురు పేటతో పాటు ఏజెన్సీ, మైదాన ప్రాంతాల్లోని పలు గ్రామాలకు ఇదే ప్రధాన రవాణా మార్గం. రోజూ వందలాది మంది గిరిజనులు, రైతులు, విద్యార్థులు, కూలీలు ఈ రోడ్డుపైనే రాకపోకలు జరుపుతున్నారుఇప్పటికైనా గోకవరం మండల అధికారులు, కూటమి ప్రజాప్రతినిధులు స్పందించి ఏజెన్సీ-మైదానం బోర్డర్‌లోని గోపాలపురం-ఇందుకురు పేట రోడ్డుకు శాశ్వత పరిష్కారం చూపాలని, తక్షణమే తారు రోడ్డు నిర్మించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### రూ. 4.50 లక్షలతో నిర్మించిన సవారీ షెడ్డును

# ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

### మాట ఇచ్చి - షెడ్డు నిర్మించి



**జననినాదం,బోథ్27:** భీంపూర్ మండల కేంద్రంలో గల సవారీ బంగ్లా ఆవరణలో షెడ్డు కావాలని గ్రామస్తులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను కోరగా స్పందించిన ఎమ్మెల్యే మాట ఇచ్చి మొహారం సందర్భంగా షెడ్డు వేయించి గ్రామస్తుల కోరికను తీర్చి మాట నిలబెట్టుకున్నారు. మండల కేంద్రంలో పీరీలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. భీంపూర్ మండల కేంద్రంలో అన్ని వర్గాలు కలిసి ఐక్యతతో పీరీల పండుగ జరుపుకోవడం సంతోషమన్నారు. వారి ఐక్యతతో షెడ్డు నిర్మాణం జరిగిందని వచ్చే పీరీల పండుగ వరకు వంద శాతం సవారీ బంగ్లా సైతం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆకస్మికంగా తనిఖీలు చేపట్టిన ఎమ్మెల్యే



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 27:** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ ముల్కల్ల పాఠశాల లో మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. . .తరగతుల గదులను పరిశీలించి ఉపాధ్యాయులతో విద్యార్థులతో మాట్లాడగా మంచినీరు సమస్య ఉందని చెప్పగానే ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు వెంటనే స్పందించి సంబంధిత అధికారికి ఫోన్ చేసి మాట్లాడి వెంటనే పాఠశాలలో ఉన్న మంచినీరు సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారుప్రతి తరగతి గదుల్లో కూర్చులు బెంచీలు ఇతర అవసరాలు ఏమున్నా కూడ అతి తొందరగా తీరుస్తా అని ఉపాధ్యాయులకు విద్యార్థులకు హామీ ఇచ్చారు.

# ఇనుగుర్తిలో-పాఠశాలల నూతన భవనానికి భూమిపూజ

### ఉన్నత, ప్రాథమిక పాఠశాలల భవనానికి రూ.6కోట్లు మంజూరు చేయించి,

### తన నిధుల నుంచి కోటి రూపాయలు విడుదల చేసిన ఎంపీ రవిచంద్ర



**మహబూబాబాద్ 27:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్వగ్రామం ఇనుగుర్తి మండల కేంద్రంలో తాను చదువుకున్న పాఠశాలలు శిథిలావస్థకు చేరుకోవడాన్ని చూసి తట్టుకోలేక వాటికి నూతన భవన నిర్మాణానికి రూ. 7 కోట్లు మంజూరు చేయించారు.జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు కొత్తగా అధునాతన భవనాన్ని నిర్మించేందుకు గాను శుక్రవారం భూమి పూజ జరిగింది. పాఠశాల ఆవరణలో ఎంపీ రవిచంద్ర పెద్దన్న వద్దిరాజు కిషన్ ఆధ్వర్యాన జరిగిన ఈ పూజా కార్యక్రమానికి సర్పంచ్, నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు హాజరయ్యారు. ఎంపీ రవిచంద్ర ఈ పాఠశాలలకు కొత్తగా భవనాన్ని నిర్మించడానికి గాను బీపీసీఎల్, ఎచ్పీసీఎల్, ఐఓసీఎల్, ఓఎన్జీసీ వంటి చమురు సంస్థల ఉన్నతాధికారులతో పలు మార్లు సంప్రదింపులు జరిపి రూ.6 కోట్లు మంజూరు చేయించారు.అలాగే,తన ఎంపీ నిధుల నుంచి కోటి రూపాయలు విడుదల చేశారు,మొత్తం 7 కోట్ల రూపాయలతో ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు కొత్త అధునాతన భవనాన్ని నిర్మిస్తారు.ఇందులో తరగతి గదులతో పాటు ప్రహరీ గోడ,మరుగుదొడ్లు నిర్మాణం జరుగుతుంది, తాగునీటి వసతి కూడా కల్పిస్తారు.ఎంపీ రవిచంద్ర తాను పుట్టినగడ్డలో విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలలు శిథిలావస్థకు చేరడాన్ని చూసి తట్టుకోలేక వాటికి కొత్త భవనాన్ని నిర్మించడానికి గాను తీసుకున్న చొరవ, చేసిన కృషిని ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు,పెద్దలు,గ్రామస్తులంతా కొనియాడుతూ,ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.భూమిపూజ కార్యక్రమంలో సర్పంచ్ కుమార స్వామి, ఉప సర్పంచ్ సత్తూరి యాదగిరి, మాజీ సర్పంచ్ దార్ల రామూర్తి, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ దీకొండ వెంకన్న, ఎంపీ వద్దిరాజు తమ్ముడు పెద్ద వెంకటేశ్వర్లు, అధికారులు, గ్రామ పెద్దలు చంద్రయ్య, గంజి శ్రీనివాస రెడ్డి, రాజేంద్ర రెడ్డి, గుజ్జునూరి బాబురావు, వెంకన్న, బైరి అశోక్, వార్డు సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# జూన్ 28న పల్స్ పోలియో

### ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలి



**అల్లూరి జిల్లా పాడేరు/ హుకుంపేట, జూన్ : 27**

రాష్ట్రవ్యాప్తంగా నేడు అనగా జూన్ 28, 2026 న ఐదేళ్లలోపు పిల్లలందరికీ "పల్స్ పోలియో" చుక్కల మందు వేసేందుకు ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ మేరకు శనివారం (జూన్ 27) నాడు వైద్య అధికారులు, ఆరోగ్య కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.''పోలియో ఆదివారం'' పురస్కరించుకుని జరిగిన ఈ అవగాహన ర్యాలీలో వైద్యులతో పాటు స్థానిక ఆరోగ్య సిబ్బంది పాల్గొని, "నిండు జీవితానికి 2 చుక్కలు'' అనే నినాదంతో రూపొందించిన బ్యానర్లను ప్రదర్శించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య అధికారి కృష్ణ మూర్తి నాయక్ మాట్లాడుతూ... భారతదేశం ప్రస్తుతం పోలియో రహిత దేశంగా ఉన్నప్పటికీ, పొరుగు దేశాల నుండి ఈ వైరస్ తిరిగి వ్యాపించే ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. మన పిల్లలకు శాశ్వత రక్షణ కల్పించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు ఇప్పించాలని కోరారు.ఈ నెల తేదీ: 28 జూన్ 2026 (ఆదివారం)నీ వయసు,ఇప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదేళ్లలోపు వయసు గల పిల్లలందరూ జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఈ అవకాశాన్ని ప్రతి తల్లిదండ్రులు వారి బిడ్డలను పోలియో చుక్కల కేంద్రానికి తీసుకెళ్లి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని కోరారు. ఈ కార్యక్రమం రాష్ట్ర, జిల్లా వైద్య ఆరోగ్య 2026 కుటుంబ సంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతల్లిదండ్రులందరూ రేపు ఉదయాన్నే తమ సమీపంలోని పోలియో కేంద్రాలకు చేరుకుని, తమ ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా రెండు చుక్కల పోలియో మందు వేయించి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తోంది.ఈ ర్యాలీ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణమూర్తి నాయక్ తో పాటు, హుకుంపేట డాక్టర్లు, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవోను సన్మానించిన బిఆర్ఎస్ నాయుకులు



**జననినాదం,సిర్పూర్(యు)27:** సిర్పూర్(యు) మండల నూతన ఎంపీడీవో రవీందర్‌ను శనివారం బిఆర్ఎస్ నాయుకులు మాజీ ఎంపిపి ఆత్రం భగవంత్‌రావు, మండలఅధ్యక్షుడు తోడసం ధర్మరావు,కార్యక్రలతో మర్యాదపూర్వకంగా కలిసి మండల పరిషత్ కార్యాలయంలో ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మండల అభివృద్ధి, గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఎంపీడీవో రవీందర్ ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆర్క నాగోరావు, ఆర్జున్, కోవ నాందేవ్,ఆంబారావు, విశ్వనాథ్, ప్రకాష్, నూర్‌సింగ్,నాగోరావు, సుభాష్, తదితరులుపాల్గొన్నారు.

# తిమ్మాపూర్ సర్కిల్ కార్యాలయంలో వార్షిక తనిఖీలు చేసిన పోలీసు కమిషనర్ గౌష్ ఆలం



**కరీంనగర్27:** కరీంనగర్-తిమ్మాపూర్ పోలీస్ శాఖలో పరిపాలనా దక్షత, పారదర్శకతను పెంపొందించే భాగంలో భాగంగా శనివారంనాడు తిమ్మాపూర్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో వార్షిక తనిఖీలను సీపీ గౌష్ ఆలం నిర్వహించారు. ఈ సమగ్ర సమీక్షలో కార్యాలయ రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల పురోగతి, మరియు ప్రజల ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియల సామర్థ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు.తనిఖీల్లో భాగంగా కార్యాలయ ప్రాంగణంలోని అంతర్గత, బాహ్య పరిసరాల పరిశుభ్రతను సీపీ నిశితంగా పరిశీలించారు.కార్యాలయ ఆవరణలో మొక్కను నాటారు. తిమ్మాపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పరిధిలోని స్టేషన్ రికార్డులు, పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులు మరియు వాటి దర్యాప్తు పురోగతిని క్షుణ్ణంగా సమీక్షించారు.తిమ్మాపూర్ సర్కిల్ పరిధిలోకి వచ్చే మూడు పోలీస్ స్టేషన్లయిన తిమ్మాపూర్, ఎల్.ఎమ్.డి కాలనీ మరియు చిగురుమామిడిల పనితీరుపై సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించిన సీపీ శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, మరియు స్థానిక సమస్యల పరిష్కారంపై చర్చించారు.ప్రస్తుతం సర్కిల్ పరిధిలోని అన్ని రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉందని, కేసుల దర్యాప్తు పురోగతి సంతృప్తికరంగా ఉందని సీపీ పేర్కొన్నారు. సుమారు నెల రోజుల క్రితమే బాధ్యతలు స్వీకరించిన కొత్త సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బొల్లం రమేష్, అప్పుడే సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుంటుండటాన్ని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయకుమార్, తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్,ఎస్సైలు అన్వర్, గన్నేరువరం ఎస్సై నరేందర్ రెడ్డి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# దేశసేవకు కోహినూర్ యువకుడు

### అగ్నివీర్ శిక్షణకు బయలుదేరిన ఇశ్రు



**జననినాదం, సిర్పూర్ (యు) 27:** సిర్పూర్ మండలంలోని కోహినూర్ గ్రామానికి చెందిన ఇశ్రు ప్రతిష్ఠాత్మక అగ్నివీర్ పథకానికి ఎంపికయ్యారు. దేశ సరిహద్దుల్లో సేవలందించేందుకు శిక్షణ కోసం శనివారం బయలుదేరారు. ఈ సందర్భంగా గ్రామ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని యువత, పెద్దలు ఇశ్రు కు శాలువా కప్పి, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోహినూర్ గ్రామం నుంచి దేశసేవకు ఒక యువకుడు ఎంపిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు. ఇశ్రు మరెంతో మంది గ్రామీణ యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. దేశ రక్షణలో సేవలందించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ గ్రామస్థులు ఇశ్రుకు ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత, స్థానికులు పాల్గొన్నారు.

# మల్యాల నూతన సిఐ గా మాదాసు రాజ్ కుమార్

### నూతన సీఐ బాధ్యతల స్వీకరణ



జగిత్యాల,జూన్ 27 : జగిత్యాల జిల్లా మల్యాల పోలీస్ సర్కిల్ నూతన సిఐ గా మాదాసు రాజ్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. మల్యాల సీఐగా విధులు నిర్వర్తిస్తున్న నీలం రవి ని మల్టీజోన్ ఐజి కార్యాలయానికి బదిలీ చేస్తూ మల్టీ జోన్ ఐజి ఉత్తర్వులు జారీ చేశారు. రామగుండం టాస్క్ ఫోర్స్ కమిషనరేట్లో విధులు నిర్వహిస్తున్న మాదాసు రాజ్ కుమార్ ను మల్యాల సిఐ గా పోస్టింగ్ ఇస్తూ మల్టీజోన్ ఐజి ఉత్తర్వులు జారీ చేశారు.

Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460